"డ్రైవర్ కారాపు"

ఆగింది కారు. రాజా సూర్యచంద్రరావుగారి దృష్టి కాస్త దూరంలో రోడ్డు ప్రక్కనున్న గుంపువైపు మళ్ళింది.

"ఏమిటా గుంపు?"

"దొమ్మరోళ్ళాట సార్" డ్రైవర్ జవాబు.

"నేను చూస్తాను" అతని కళ్ళు ఆసక్తిని ప్రదర్శించాయి. డ్రైవర్ గబగబ వెళ్ళి చకచక జనాన్ని సరి కొంచెం ఖాళీస్థలం చేశాడు.

ఇప్పుడు జరుగుతున్నదంతా స్పష్టంగా కనబడుతోంది. అది దొమ్మలాట - లేదా నడివీధిలో చేస్తున్న వ్యాయామ విద్యలు

అందులో —

ధూళిపటిన కంచు విగ్రహం లాంటి వ కి దోలు వాయిస్తుంటే ఎండలో వాడిన మొగలిరేకులా పల్చగా, నల్లగా వున్న అమ్మాయి నేలమీద ఓ సీసాని పరుంచబెట్టి దానిమీద రెండు కాళ్ళు వేసి బేలన్స్ చేస్తూ సీసాని కాళ్ళతో తోసుకుంటూ ముందుకు నడుస్తోంది.

వండ్రఫుల్ సీసా బద్దలవకుండా నడవడం రియలీ వండ్రఫుల్ రా॥ సూ॥ రావుగారు సంతోషపడిపోయారు.

దోలు మ్రోగుతోంది.

పైకి చూస్తే మెడలు నెప్పి పుట్టేటంత ఎత్తుగల తిగమీద గడ అడ్డంగా పెట్టుకుని బేలన్స్ చేస్తూ నడుస్తోంది నాడవు సాగిన సంపంగి పువ్వు లాంటి పదేళ్ళ పిల్ల.

"ఆ పిల్ల గనక బేలన్స్ తప్పి కిందపడితే మైగాడ్! ఈ ఫీటు నిజంగా ఫెంటాస్టిక్" రా॥ సూ॥ రావుగారి రోమాలు నిక్కబొడిచాయి.

దోలు మోగుతోంది.

చుట్టూ అగ్గి మంటలు భగ్ భగ్ మండుతున్న ఓ ఇనప చక్రాన్ని సగం కాలిన కర్రలా వున్న ఓ వ్యక్తి పట్టుకుని నిలుచున్నాడు. రేపటికి చావు ఖాయమనిపించేటంత దైన్యంతో కూడిన వ్యక్తి ఒకడు వెనక్కి వెళ్ళి జోరుగా ముందుకు పరిగెత్తుకొచ్చి ఆ చక్రంలోనించి గభీమని దూకాడు.

"స్ప్లెండిడ్! స్ప్లెండిడ్! ఈ మంటలు ఒంటికి అంటుకుంటే మెగాడ్ చాలా ప్రమాదకరమైనది ఫీటు" ముఖానికి పట్టిన చెమట రుమాలుతో తుడుచుకున్నారు రా॥ సూ॥ రా॥ గారు.

దోలు మ్రోగుతోంది.

మేకులు పరచిన బల్లమీద ఓ ముసలాడు పడుకుంటే అతని ఛాతిమీద ఒకడు, అతని భుజాలమీద మరొకడు ఎక్కి నిలబడ్డారు.

సూపర్బ్! ఆ ముసలాడి ఒంటికి మేకులు గుచ్చుకుని రక్తం జివ్వుమని చిందితే మైగాడ్ మైగాడ్" రా॥ సూ॥ చ॥ రావుగారి రక్తం వేడెక్కింది.

దోలు మ్రోగుతోంది.

చిన్న ఇనప రింగులోనించి ముసలాడి కూతురు, దాని భర్త యిద్దరూ ఒకేసారి అతి యిబ్బంది పడుతూ మెల్లిమెల్లిగా ఇట్నుంచి దూరి అటు వచ్చారు.

"ఓహ్ మైగాడ్ వారి ఒంట్లో దుమ్ములేవా? రబ్బరులా వంగి పోతున్నారు!" రా॥ సూ॥ చ॥ గారి కళ్ళు బైర్లు కమ్మాయి.

"డ్రైవర్ డ్రైవర్"

వచ్చాడు డ్రైవర్.

"వాళ్ళనోసారి రమ్మను."

డ్రైవర్ పరిగెత్తబోయాడు "నో నో, ఇప్పుడు కాదు. సాయంత్రం బంగ్లాకి రమ్మను."

డ్రైవర్ వెళ్ళి కబురు చెప్పాడు. దోలు మోత ఆగింది దొమ్మరాళ్ళ గుంపు. వారి శరీరాల్నించి వచ్చే కంపు కారుని సమీపించబోతే "డ్రైవర్ పోనియ్ కారుని" అన్నారు చిరాగ్గా రా॥ సూ॥ చ॥ గారు.

కారు కదిలింది.

దోలు మ్రోగింది - ఆట సాగింది.

సాయంత్రం.

పడమటాకాశంలో మునిగిపోతున్న నిప్పుల బంతిని చూస్తూ పులిని సైతం భయపెట్టే తన సమకుక్క బిస్కెట్ తిని



ఆంధ్రజ్యోతి

సచిత్ర వార పత్రిక

## నవలా ప్రియదర్శిని

## మొదటి ఆరు నవలలపై

## పాఠకుల వ్యాస రచన పోటీ!

మొదటి విడత ఆరు నవలల ప్రచురణ 21-11-75 సంచికతో పూర్తి అయింది. రెండవ విడత నవలా ప్రియదర్శిని ఆరు నవలల ప్రచురణ 12-12-75 సంచికనుంచి కవిత వ్రాసిన "వెన్నెల" నవలతో ప్రారంభించాము. ఈ రెండవ విడత ఆరు నవలలకు శ్రీ చంద్ర చిత్రాలు వ్రాశారు.

మొదటి విడత ఆరు నవలలపై పాఠకులకు సమీక్షార్థం వ్యాస రచన పోటీ నిర్వహిస్తున్నాము. మొదటి మూడు నవలలపై బ్యాలెట్ పోటీలో పాఠకులు విరివిగా పాల్గొని అత్యధిక మెజారిటీతో "పుత్తి" నవలను. రెండవ పోటీలో "రేపటి కొడుకు" నవలను గెలిపించారు.

పోతే "హాలాహలంలో అమృతం", "మంచుపల్లకి", "పుత్తి", "రేపటి కొడుకు", "మృదుల", "కాంతా కనకాలు" —ఈ ఆరు నవలలను సమీక్షిస్తూ "నవలా ప్రియదర్శిని" పథకం ప్రయోజనంపై వ్యాఖ్యానిస్తూ వ్యాసాలను పాఠకుల నుంచి ఆహ్వానిస్తున్నాము. వ్యాసం అచ్చులో మూడు పేజీలకు మించరాదు. మీ అభిమానులైన ఏ ఒకరిద్దరి రచనలే పదే పదే మీరు చదవడానికి యిష్టపడతారా? లేక వైవిధ్యంకల వివిధ రచయితల నవలలను చదవడానికి మీరు ఉత్సాహం చూపిస్తారా అనేది నవలా ప్రియదర్శిని పథకానికి గీటురాయి పాఠకుల నిర్ణయంపై రచయితల భవిష్యత్తు ఆధారపడి వుంటుంది.

### నవలా ప్రియదర్శిని మొదటి ఆరు నవలలపై

### పాఠకుల వ్యాస రచన పోటీకి

### మొదటి బహుమతి రు. 116/-,

### రెండవ బహుమతి రు. 75/-,

### మూడవ బహుమతి రు. 50/-.

ప్రకటిస్తున్నాము.

మీ వ్యాసాలను పంపే గడువు 31-1-76కు పాఠకుల సౌకర్యార్థం పొడిగించాము. పాఠకులు తమ వ్యాసాలను నవలా ప్రియదర్శిని వ్యాస రచనల పోటీ, "ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక", పోస్టు బాక్సు నెం. 712, విజయవాడ-10 చిరునామాకు పంపాలి.

—ఎడిటర్

పిస్తున్న రా॥సూ॥చ గారు మట్టి బొమ్మలా మౌనంగా నిల్చున్న దొమ్మరాళ్ళ వైపు దృష్టి తిప్పి ప్రశ్నించారు.

"మీకిదే వృత్తా?"

"అవును బాబుగోరూ" సగం కాలిన శవం పలికింది.

"ఈ వృత్తి ప్రమాదకరమైందికదూ?"

"అవును బాబుగోరూ- మా అయ్య ఈ పనిలోనే చచ్చిపోయాడు" ముసలాడు మెల్లగా అన్నాడు.

"ఇవి ప్రమాదకరమైన పనులని తెలిసి మరీ ఎందుకు చేస్తున్నారు?"

"మాకు మరే ఇద్య చేతగాకండి."

రా॥సూ॥చ రావుగారు చాలా చాలా ప్రశ్నలడిగారు. వాళ్ళు ఓపిగ్గా సమాధానాలు చెప్పారు. ఇంతలో రా॥సూ॥చ గారి భార్య వరలక్ష్మిగారు అక్కడికొచ్చేరు.

"వీర్ని చూసేవా? వీళ్ళు సామాన్యులు కారు. మహా కళాకారులు" అంటూ వారి ప్రతిభ గురించి చాలాసేపు ప్రశంసించేరు. అంతేకాదు వాలిని అక్కడికక్కడ కొన్ని విద్యలు ప్రదర్శించమన్నారు. వారు ప్రదర్శించారు. వరలక్ష్మి దేవిగారికి వాళ్ళ మీద అభిమానం కన్నా జాలేకలిగిందే గాబోలు.

'ఇంతింత ప్రమాదమైన పనులు చేస్తున్న వీరి జీవితం కత్తిమీద సాము లాంటిదే కదండీ' అంది.

"కోటి యిద్యలు కూటికోసమే గదండమ్మా" అన్నాడు ముసలివాడు.

"వీరిని ప్రభుత్వం గుర్తించి ప్రోత్సహించాలి. కానీ. అది గుర్తించదు. కనీసం మీరైనా మన ఫేక్టరీలో వీరికి కూలిపని యిప్పించి పుణ్యం గట్టుకోండి"-అంది వరలక్ష్మి.

ఆ మాటతో ఆ కళాకారుల బృందానికి వరలక్ష్మి తమకు వరమియ్యడానికి ప్రత్యక్షమైన దేవతలా కన్పించింది.

కానీ, తప్పు సలహా చెప్పినట్టుగా ఆమె వైపు చూశారు రా॥సూ॥చ॥ గారు.

"నువ్వు చెప్పిందంత సమంజసంగా లేదు. ఎందుకంటావా వీరికి వుద్యోగాలివ్వడంద్వారా వీరి కడుపులు నిండుతాయేమోగాని కళమాత్రం కుంటుపడుతుంది. దేశంలో యిలాంటి కళాకారులు కొంతమందైనా వుండబట్టే అలాంటి కళలు నిర్జంగా బ్రతుకుతున్నాయి. నువ్వు చెప్పినట్టు చేస్తే నేను కళాద్రోహి నవు

తను.' అని ఆగి వారివైపు చూసి "మీకు మరోవిధంగా సహాయం చేస్తాను" అన్నారు.

చపాటుచరిసే వారి పి. ఎ. గారు పరిగెత్తుకొచ్చారు. ఆతనితో రా॥ సూ॥ చ॥ గారు ఇంగ్లీషులో ఏదో మాటాడితే ఆయన మళ్ళా బంగళాలోకి పరిగెత్తి అయిదు నిమిషాల తర్వాత ఓ పెద్ద కాగితం పట్టుకుని తిరిగొచ్చాడు.

ఆ కాగితం అంతా చదివి క్రింద సంతకించేసి ముసలి శిల్పకారుడి చేతికిచ్చారు. వరలక్షి పి. ఎ. గారు సంతోషంతో చప్పట్లు చరిచారు.

ఆ ముసలాడికి ఆ కాగితం ఎందుకిచ్చారో, దాన్ని ఏం చేసుకోవాలో బోధపళ్ళేదు. అదే ప్రశ్నించాడు.

"దీన్ని సర్టిఫికెట్ అంటారు నువ్వు గొప్ప వ్యాయామ శిల్పకారుడవని, నీ విద్యలు చాలా గొప్పవని బాబుగారు సర్టిఫై చేశారు. నువ్వు ఈ బృందానికి మంచి మంచి విద్యలు నేర్పిన గురువువని నీలాంటి వాళ్ళు దేశానికి చాలా అవసరమని ప్రశంసించారు. అయ్యగారిచేత యిలాంటి కాగితం పొందడం అంటే నువ్వు చాలా అదృష్టవంతుడివన్నమాట" - అని వివరించారు పి. ఎ. గారు.

ధూళి పట్టిన కంచు విగ్రహం కళ్ళంట ముత్యాల్లాంటి నీటి చుక్కలు సంజ వెలుగులో చిత్రంగా మెరిశాయి.

కంచు విగ్రహం తనవారందర్నీ చూస్తూ యిలా అంది:

"నేను వీళ్ళకి గురువును కాదు బాబుగోరూ! వీళ్ళకి, నాకు, మాలాంటి చాలామందికి విద్యలు నేర్పిన గురువు వేరే వున్నాడు."

రా॥ సూ॥ చ॥ గారికి కొండంత ఆశ్చర్యం వేసి, సముద్రమంత ఆసక్తితో అడిగారు.

"ఎవరా గురువు?"

"ఆ గురువు పేరు 'ఆకలి' బాబుగారూ ఆకలి! ఆ గురువే మాచేత మంటల్లో దూకిస్తాడు, తీగలమీద నడిపిస్తున్నాడు, మేకుల మీద పడుకోబెడుతున్నాడు. ప్రాణానికి తెగించి ఇంకా చాలాచాలా పనులు చేయిస్తున్నాడు. ఈ కాగితం యియ్యాల్సింది నాక్కాదు బాబుగోరూ - మా గురువుకివ్వండి. మా గురువు మీకెప్పుడైనా అవుపడితే అతగాడికివ్వండీ కాగితం" అంటూ వినయంగా కాగితాన్ని రా॥ సూ॥ చ॥ రావు గారికి అందించాడు. ★


అశేష పాఠకాదరణ పొందిన!

బుజ్జాయి

పిల్లల బొమ్మల మాసపత్రిక

అనేక నూతన ఆకర్షణలతో వెలువడింది!

ఏజెంట్లు లేనిచోట ఏజెంట్లు కావలెను!

1976 సం॥లో నెలనెలా మాసఫలితాలతో

రాశిఫలాలు

అనేక ఆసక్తిదాయకమైన విశేషాలతో!

12 రాశులు 12 పుస్తకములు ✱

వెల 1 రూపాయి ఏజెంట్లకు 33⅓% కమీషన్

వివరాలకు: ✱ బుజ్జాయి పబ్లికేషన్సు ✱ రాజమండ్రి.

హార్సిలీ హిల్స్ స్కూలు

(హార్సిలీ హిల్స్ పోస్టు, చిత్తూరు జిల్లా ఆం. ప్ర.)

బాలురు మరియు బాలికలకు పబ్లిక్ స్కూలు పద్ధతులపై ఇంగ్లీషు మీడియం రెసిడెన్షియల్ స్కూలు నడుపబడును.

క్లాసు III మరియు IV లలో ప్రవేశములకు రిజిస్ట్రేషన్ ఇప్పుడు ప్రారంభించబడినది.

V, VI మరియు VII క్లాసులలో కొన్ని ఖాళీలు కలవు. వీటికి ఇంగ్లీషు పరిజ్ఞానము అవసరమైయున్నది.

టరమ్ 6-2-76 న ప్రారంభమగును. ప్రాస్పెక్టసు రిజిస్ట్రేషన్ ఫారములకు ప్రిన్సిపాల్ కు వ్రాయండి.

అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు

దయచేసి ఒకసారి దర్శించండి.

లక్ష్మీ సిల్క్ బజార్

తిలక్ రోడ్, అబిడ్స్, హైదరాబాద్

ధర్మవరం, కంచీపురం, బెనారస్, ఆరణి, గద్వాల్ సిల్కు, ప్రింటెడ్, ఎంబ్రాయిడరీ, నైలాన్, నైలెక్స్, టెరీన్, కాటన్ లేదా హాండ్‌లూమ్ చీరలకు కంచీపురం పావడాలు వగైరాలకు స్పెషలిస్టులు.